# RRC Bhubaneswar

## Group – D Examination

### Held on 16-11-2014

**Total Questions: 100** **Max. Marks: 100**

**1.** GNH (గ్రాస్ నేషనల్ హ్యాపీనెస్), ప్రజల అభివృద్ధిని కొలిచే ఒక సూచికను ఏ దేశం ద్వారా స్వీకరించారు?

(A) భూటాన్ (B) నేపాల్ (C) మయన్మార్ (D) శ్రీలంక

**2.** AMD (అడ్వాన్స్‌డ్ మైక్రో డివైసెస్) కంపెనీ దేనికి పేరు గాంచింది?

(A) కంప్యూటర్ ప్రాసెసర్లు (B) లైట్ కంప్యూటర్లు

(C) వినాశకారి ఆయుధాల తయారీ (D) పైవేవీకావు

**3.** ఐఆర్‌డీఏ (IRDA) కింద ఇచ్చిన వాటిలో దేనికి సంబంధించింది?

(A) భారతదేశంలో బ్యాంకింగ్ కార్యకలాపాలకు (B) భారత దేశంలో బీమా రంగానికి

(C) వ్యవసాయం (D) శ్వేత విప్లవానికి

**4.** అత్యధిక ఎత్తున్న ప్రదేశాల్లో వంట చేయడానికి 'ప్రెషర్ కుక్కర్'ను ఎందుకు ఉపయోగిస్తారు?

(A) ప్రెషర్ కుక్కర్ ఎత్తయిన ప్రదేశాల్లో చవకగా ఉంటుంది.

(B) ప్రెషర్ కుక్కర్ తక్కువ నీటితో వంటలు చేయడానికి ఉపయోగపడుతుంది.

(C) ప్రెషర్ కుక్కర్ తన అంతర్గత ఒత్తిడిని ఉపయోగించి నీటి బాష్పీభవన స్థానాన్ని పెంచుతుంది. ఇలా నీరు ఆవిరైపోకుండా వంట చేయడంలో సహాయపడుతుంది.

(D) ప్రెషర్ కుక్కర్ నీటి బాష్పీభవన స్థానాన్ని తగ్గించి, వంట పదార్థాలను ఉడికించడంలో సహాయపడుతుంది.

**5.** భారతదేశ రాజ్యాంగానికి చెందిన న్యాయ సమీక్ష, న్యాయ సభ స్వతంత్రత అధికారాలను ఏ రాజ్యాంగం నుంచి గ్రహించారు?

(A) యు.ఎస్. రాజ్యాంగం (B) బ్రిటిష్ రాజ్యాంగం

(C) ఐరిష్ రాజ్యాంగం (D) దక్షిణాఫ్రికా రాజ్యాంగం

**6.** కిరణ్ మజుందార్ షా ఎవరు?

(A) బయోకాన్ లిమిటెడ్ వ్యవస్థాపకురాలు, అధ్యక్షురాలు

(B) భారతదేశ మొదటి మహిళా ముఖ్య ఎన్నికల అధికారి

(C) భారతదేశానికి చెందిన విజయవంతమైన బ్యాడ్మింటన్ క్రీడాకారిణి

(D) 2014 – మ్యాన్ బుకర్ ప్రైజ్ విజేత

7. 'మిషనరీస్ ఆఫ్ ఛారిటీ'ని ఎవరు స్థాపించారు?

(A) అనిబిసెంట్ (B) మదర్ థెరిసా (C) మహాత్మాగాంధీ (D) సిస్టర్ నివేదిత

8. క్రూరమైన సర్వాధికారి Idi Amin ఏ దేశానికి ముఖ్యాధికారి?

(A) కెన్యా (B) టాంజానియా

(C) రువాండా (Rwanda) (D) ఉగాండా

9. కిందివాటిలో క్రొయేషియా రాజధాని ఏది?

(A) కైవ్ (Kiev) (B) సోఫియా (Sofia)

(C) జాగ్రేబ్(Zagreb) (D) వియన్నా (Vienna)

10. వికల్పంగా ఉండే సీఎన్‌జీ (Compressed Nactural Gas) ఇంధనంలో ముఖ్యంగా ........ ఉంటుంది.

(A) ఈథేన్ (B) మీథేన్ (C) ప్రొపేన్ (D) బ్యూటేన్

11. a, b, c అనే మూడు పూర్ణసంఖ్యల విలువలు $a = 5, b = 2, c = -7$. అయితే $a^3 + b^3 + c^3 - 3abc$ విలువ ఎంత?

(A) 125 (B) 0 (C) 64 (D) –49

12. రెండు సంఖ్యల H.C.F. 7, L.C.M. 105 . ప్రతి సంఖ్య 7 కంటే పెద్దదైతే ఆ సంఖ్యలను కలపగా వచ్చే సంఖ్య ఎంత?

(A) 56 (B) 112 (C) 63 (D) 105

13. $7^{\frac{1}{3}} \times 49 \times (49)^{\frac{1}{3}} = ?$

(A) 2401 (B) 343 (C) 49 (D) 7

14. $11.3 \times 2.5 \div 0.25 + 3$ కి $\frac{1}{3} - 3 = ?$

(A) 111 (B) 119 (C) 1128 (D) 19.6

15. $\sqrt{4.3264}$ విలువ ఎంత?

(A) 2.18 (B) 2.12 (C) 2.20 (D) 2.08

16. మొదటి 7 దృఢాంక సంఖ్యల (Prime number) సగటు ఎంత?

(A) 8 (B) $8\frac{2}{7}$ (C) $8\frac{3}{7}$ (D) $8\frac{1}{7}$

17. ఒక సంఖ్యలో, దాని రెండు అంకెలను కలిపితే 9 వస్తుంది. ఆ రెండంకెల సంఖ్య నుంచి 27 తీసేస్తే వచ్చే సంఖ్య యొక్క స్థానాలు ముందు, వెనుకకు మారుతాయి. అయితే అసలు సంఖ్య ఏది?

(A) 36 (B) 63 (C) 27 (D) 72

**18.** ఒక మనిషి వయసు తన కొడుకు వయసును 6 సార్లు కలిపినంత ఉంటుంది. 5 సంవత్సరాల తర్వాత వారిద్దరి వయసు 7 : 2 నిష్పత్తిలో ఉంటుంది. అయితే కొడుకు యొక్క వర్తమాన వయసు ఎంత ఉంటుంది?

(A) 5 సంవత్సరాలు (B) 10 సంవత్సరాలు (C) 12 సంవత్సరాలు (D) 9 సంవత్సరాలు

**19.** $\sqrt[4]{(1296)^2} = ?$

(A) 216 (B) 128 (C) 64 (D) 36

**20.** పెట్రోల్ ధర 5 శాతం పడిపోతోంది. అదే ధరతో ఒక కుటుంబం ఎంత శాతం ఎక్కువ పెట్రోల్‌ను వినియోగించుకోగలదు?

(A) 5.26 (B) 5.5 (C) 5.8 (D) 6

**21.** గంటకు 72 కి.మీ. వేగంతో ప్రయాణిస్తున్న 200 మీటర్ల పొడవున్న రైలు, 300 మీటర్ల సొరంగాన్ని ఎంత సమయంలో దాటుతుంది?

(A) 20 సెకండ్లు (B) 25 సెకండ్లు (C) 30 సెకండ్లు (D) 40 సెకండ్లు

**22.** ఒక వర్తకుడు ఉన్న ధరలో 25% డిస్కౌంట్ ఇచ్చినా కూడా 10% లాభాన్ని పొందగలడు. ఒకవేళ ఉన్న ధర రూ. 220 అయితే కొన్నధర ఎంతో తెలపండి?

(A) రూ. 110 (B) రూ. 165 (C) రూ. 200 (D) రూ. 150

**23.** A, B, Cల మధ్య రూ. 740 ను $\frac{1}{3} : \frac{1}{2} : \frac{2}{5}$ నిష్పత్తిలో విభజించారు. అయితే B భాగం ఎంత?

(A) రూ. 200 (B) రూ. 300 (C) రూ. 240 (D) రూ. 120

**24.** రోజుకు 10 గంటలు పనిచేస్తున్న 8 మంది వ్యక్తులు ఒక పనిని 15 రోజుల్లో పూర్తి చేస్తారు. అయితే రోజుకు పది గంటలు పనిచేస్తున్న 10 మంది వ్యక్తులు ఆ పనిని ఎన్ని రోజుల్లో పూర్తిచేస్తారు?

(A) 12 రోజులు (B) 10 రోజులు (C) 16 రోజులు (D) 120 రోజులు

**25.** A అనే ఒక కారు నిశ్చితమైన దూరాన్ని నిశ్చితమైన వేగంతో చేరగలుగుతుంది. అందులో సగం దూరాన్ని Bఅనే కారు రెట్టింపు సమయంలో దాటగలుగుతుంది. A, B కార్ల వేగాల నిష్పత్తి ఎంత?

(A) 4 : 1 (B) 2 : 1 (C) 1 : 1 (D) 1 : 2

**26.** ఒక పడవ జలధారకు వ్యతిరేకంగా ఒక ప్రాంతాన్ని దాటడానికి తీసుకున్న సమయానికి, సగం సమయం పడవకు అదే దూరాన్ని జలధార వైపు ప్రవహించడానికి పడుతుంది. అయితే జలాశయంలోని ప్రవాహవేగం, నిశ్చలమైన నీటిలోని పడవ వేగం నిష్పత్తి ఎంత?

(A) 2 : 1 (B) 3 : 1 (C) 4 : 1 (D) 1 : 1

**27.** ......... సాధారణ వడ్డీ (ప్రతి సంవత్సరం)తో ధనరాశి అయిదు సంవత్సరాల్లో రెట్టింపు అవుతుంది.

(A) 5% (B) 10% (C) 20% (D) 25%

**28.** ఒక సమాంతర చతుర్భుజం యొక్క ఆధారం దాని ఎత్తుకు రెట్టింపుగా ఉంటుంది. ఆ చతుర్భుజం విస్తీర్ణం 72 సెం.మీ$^2$గా ఉంటే, ఆ చతుర్భుజం ఎత్తు ఎంత?

(A) 4 సెం.మీ. (B) 6 సెం.మీ. (C) 8 సెం.మీ. (D) 12 సెం.మీ.

**29.** ఒక రాష్ట్రం నుంచి కొత్త రాష్ట్రాన్ని విభజించడం, ఒకటికంటే ఎక్కువ రాష్ట్రాలను కలపడం, విభజించడం …… ఇవన్నీ రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ కిందకు వస్తాయి?

(A) ఆర్టికల్ 5 (B) ఆర్టికల్ 4 (C) ఆర్టికల్ 2 (D) ఆర్టికల్ 3

**30.** ఏ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ సెషన్‌లో సుభాష్ చంద్రబోస్, గాంధీజీతో విభజనలు చేశారు?

(A) సూరత్ (B) త్రిపుర (C) హరిపూర (D) కలకత్తా

**31.** BUSను 513 తో, COW ను 429 తో, PIT ను 687 కోడ్ చేస్తే CUPను ఏవిధంగా రాస్తారు?

(A) 416 (B) 612 (C) 456 (D) 937

**32.** కిందివాటిలో 'కుర్చీ : కలప' అనే పద్ధతితో సమానమైంది ఏది?

(A) పుస్తకం : ప్రింట్ (B) అలమరా : స్టీల్ (C) పర్స్ : డబ్బులు (D) ప్లేటు : ఫుడ్

**33.** కిందివాటిలో భిన్నమైంది ఏది?

(A) రింగ్ మాస్టర్ : సర్కస్ (B) కెప్టెన్ : షిప్

(C) నావిగేటర్ : విమానం (D) ప్రధానోపాధ్యాయుడు : పాఠశాల

**34.** 31 రోజులు ఉన్న నెల సోమవారంతో మొదలవుతుంది. అందులో రెండో శనివారం, అన్ని ఆదివారాలు సెలవులు. అయితే ఆ నెలలో ఎన్ని సెలవు లేని రోజులు ఉన్నాయి?

(A) 25 (B) 26 (C) 27 (D) 24

**ప్రశ్నలు 35 నుంచి 38 : కింద ఇచ్చిన పంక్తులను జాగ్రత్తగా చదివి, వాటి ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

ఆరుగురు వ్యక్తులు A, B, C, D, E, F ఒక వర్తులంగా మధ్య వైపు ముఖంతో కూర్చున్నారు. A, B వైపు ముఖం పెట్టి కూర్చున్నాడు. B, E కి కుడివైపు, Cకి ఎడమ వైపు ఉంటాడు. C, Dకి ఎడమవైపు ఉంటాడు. F, Aకి కుడివైపు ఉంటాడు. ఇప్పుడు D, Fలు తమ స్థానాలు మార్చుకున్నారు.

**35.** D కి ఎడమవైపు ఎవరున్నారు?

(A) B (B) C (C) A (D) E

**36.** C కి ఎడమవైపు ఎవరున్నారు?

(A) E (B) F (C) A (D) B

**37.** A కి వ్యతిరేకంగా ఎవరు కూర్చున్నారు?

(A) B (B) C (C) E (D) ఎవరూలేరు

**38.** E కి వ్యతిరేకంగా ఎవరు కూర్చున్నారురు?

(A) F (B) D (C) A (D) C

ప్రశ్నలు **39, 40:** కింద ఇచ్చిన పంక్తులు చదివి, ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

A, B బిందువుకు 4 కి.మీ. ఉత్తరం వైపు వెళ్లాడు. B బిందువు నుంచి A సరిగ్గా ఉత్తర – పశ్చిమ (North – West) దిశగా తిరిగి 5 కి.మీ. దూరం నడిచి C బిందువుకు చేరుకుంటాడు. C నుంచి A తూర్పు దిశగా తిరిగి A, B లు ఉన్న సరైన దారికి జోడించి D బిందువుకు చేరుతాడు.

**39.** C, Dల మధ్య దూరం ఎంత?

(A) 5 కి.మీ. (B) $\frac{5}{\sqrt{2}}$ కి.మీ. (C) $\sqrt{3}$ కి.మీ. (D) 4 కి.మీ.

**40.** A, D ల మధ్య దూరం ఎంత?

(A) $4 + \frac{5}{\sqrt{2}}$ కి.మీ. (B) $\sqrt{3} + \frac{5}{\sqrt{2}}$ కి.మీ.

(C) 7 కి.మీ. (D) 8 కి.మీ.

**41.** కింది ఖాళీని పూరించండి.

1, 2, 10, 37, 101, .......

(A) 225 (B) 125 (C) 226 (D) 165

**42.** కింది ఖాళీని పూరించండి.

AZ, BY, CX, .......

(A) ZW (B) DW (C) DV (D) DU

**43.** '?' స్థానంలో వచ్చే సంఖ్య ఏది?

| | | |
|---|---|---|
| 8 | 10 | 17 |
| 11 | ? | 10 |
| 16 | 11 | 8 |

(A) 8 (B) 14 (C) 15 (D) 16

**44.** A, B, P, Q, Y, Z అనే ఆరుగురు వ్యక్తులు ఉన్నారు. Z, Qకి తండ్రి అవుతాడు. A, Yకి కూతురు అయితే Y, Zకి కొడుకు అవుతాడు. P, Yకి కొడుకు అవుతాడు. B, P లు సోదరులు. కింద ఇచ్చిన వాటిలో ఏది సరైన సమాధానం?

(A) B, Yలు సోదరులు. (B) A, Bకి సోదరి అవుతుంది.

(C) Z, Bకి పినతండ్రి అవుతాడు. (D) Z, Aకి తండ్రి అవుతాడు.

**45.** 28 రోజులు ఉన్న ఒక నెలలో మూడో మంగళవారం 16వ తేదీన వస్తుంది. అయితే ఆ నెల యొక్క చివరిరోజు ఏది?

(A) ఆదివారం (B) సోమవారం (C) మంగళవారం (D) శనివారం

ప్రశ్నలు **46 నుంచి 48:** కింది పంక్తులను జాగ్రత్తగా చదివి, వాటి ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

ఆర్తి, సాన్యా కంటే పెద్దది. మధు, ఆర్తి కంటే పెద్దది, కానీ కోమల్ కంటే చిన్నది. కోమల్ సాన్యా కంటే పెద్దది. సాన్యా, మధు కంటే చిన్నది. గర్గి అందరి కంటే పెద్దది.

**46.** ఎవరు అందరి కంటే చిన్నవారు?

(A) ఆర్తి (B) సాన్యా (C) మధు (D) కోమల్

**47.** ఎవరు మధ్య స్థానంలో ఉన్నారు?

(A) మధు (B) ఆర్తి (C) కోమల్ (D) సాన్యా

**48.** ఎంతమంది ఆర్తి కంటే పెద్దవారు?

(A) 1 (B) 2 (C) 3 (D) 4

**49.** ఒక వేళ 'P', ÷ ని సూచిస్తే, 'Q', × ని సూచిస్తే, 'R', + ని సూచిస్తే, 'S', – ని సూచిస్తుంది. అయితే 21 R 18 P 6 S 9 Q 2 P 1

(A) 6 (B) 22.5 (C) 24 (D) –12

**50.** కింద ఇచ్చిన శతాబ్దాలను తర్కంతో, అర్థంతో తెలపండి.

1 – కప్ప, 2 – గద్ద, 3 – మిడత, 4 – పాము, 5 – గడ్డి

(A) 51342 (B) 53142 (C) 51324 (D) 31542

**51.** 'ఇండియన్ మేనేజ్‌మెంట్ సంస్థలు ప్రపంచ శ్రేణుల్లో మించిపోయాయి'. ఇది ఏ రకమైన సమాచారం?

(A) రాజకీయ (B) ఆటలు (C) విజ్ఞానం, సాంకేతికం (D) విద్య

**52.** కిందివాటిని ఏ వెన్ పటం సరిగ్గా సూచిస్తుంది?

స్పోర్ట్స్, ఫుట్‌బాల్, గోల్‌కీపర్

(A)



(B)



(C)



(D)



**53.** G ⅁ ఎడమ వైపున ఉన్న పటం కుడి వైపున ఉన్న పటంలో ఎలా మారింది?

(A) చక్రం తిప్పడంతో (B) రూపం మార్పుతో

(C) ప్రతిబింబం చేయడంతో (D) వక్రం చేయడంతో

**54.** భారతీయ రైల్వే నెట్‌వర్క్ విద్యుదీకరణ ఎంత పరిధిలో విస్తరించబడింది?

(A) సుమారు 25% (B) సుమారు 35% (C) సుమారు 40% (D) సుమారు 45%

**55.** కిందివాటిలో ఏ బ్యాంకుకు ఇతర దేశాల్లో ఎక్కువ శాఖలున్నాయి?

(A) బ్యాంక్ ఆఫ్ బరోడా (B) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(C) పంజాబ్ నేషనల్ బ్యాంక్ (D) ఐసీఐసీఐ బ్యాంక్

**56.** 'సిర్‌హోసిస్' అంటే ఏమిటి?

(A) నరాల క్రమభంగం (B) హృదయంలోని ధమనులకు హానిచేసేది

(C) ఎక్కువ అవుతున్న లివర్ వ్యాధి (D) శరీరంలో హిమోగ్లోబిన్ తక్కువగా ఉండటం

**57.** 'మియోపిక్' కంటిచూపు చికిత్సను దేన్ని ఉపయోగించి చేస్తారు?

(A) కుంభాకార కటకం (B) పుటాకార కటకం

(C) కుంభాకాం కటకం – పుటాకార కటకం (D) ప్లైట్ గ్లాస్

**58.** MS office అంటే ఏమిటి?

(A) డెస్క్‌టాప్ అప్లికేషన్ల సాఫ్ట్‌వేర్ (B) ఆపరేటింగ్ సిస్టం

(C) మైక్రోసాఫ్ట్ కార్యాలయం (D) బిల్‌గేట్స్‌కి మరో పేరు

**59.** అమృత్‌సర్‌లోని గోల్డెన్ టెంపుల్‌ను మొదటగా ఏ సిక్కు గురువు కట్టించారు?

(A) గురునానక్ దేవ్ (B) గురు రాందాస్ (C) గురు అర్జున్‌దేవ్ (D) గురు గోవింద్‌సింగ్

**60.** MI – 6 ఏ దేశానికి 'ఇంటెలిజెన్స్ ఏజెన్సీ' గా ఉంది?

(A) యు.ఎస్.ఎ. (B) ఇజ్రాయెల్ (C) యు.కె. (D) భారతదేశం

**61.** షేర్ షా సూరి ఏ పేరుతో వెండి నాణెంను ప్రవేశపెట్టారు?

(A) పైసా (B) దామ్ (C) మొహర్ (D) రూపియా

**62.** భారతదేశంలో ఎన్ని రాష్ట్రాలు ఉన్నాయి?

(A) 28 (B) 29 (C) 30 (D) 27

**63.** FIFA – 2018 ప్రపంచ కప్ ఫుట్‌బాల్ పోటీలు ఏ దేశంలో జరగనున్నాయి?

(A) ఇంగ్లండ్ (B) యు.ఎస్.ఎ. (C) రష్యా (D) జపాన్

**64.** భారతీయ రైల్వేలో ఏ మెట్రో రైల్వేకు 'రైల్వే జోన్' హోదాను ఇచ్చారు?

(A) ఢిల్లీ మెట్రో (B) కోల్‌కత మెట్రో

(C) హైదరాబాద్ మెట్రో (D) ముంబయి సబర్బన్ రైల్వే

**65.** భారతదేశం తన మొదటి న్యూక్లియర్ విధ్వంసక పరీక్షను ఎప్పుడు జరిపింది?

(A) 1999 (B) 1998 (C) 1991 (D) 1974

**66.** 'ఫొటోసింథసిస్' ఏ రకమైన రసాయన చర్య?

(A) ఎండోథెర్మిక్ (B) ఎక్సోథెర్మిక్

(C) నిష్పక్షమైన శీతోష్ణస్థితి (D) రేడియోయాక్టివ్

**67.** 'భారతీయ సేన' ప్రముఖుడు ఎవరు?

(A) బిక్రమ్‌సింగ్ (B) దల్బీర్ సింగ్ సుహాగ్

(C) దీపక్ కపూర్ (D) విజయ్‌కుమార్ సింగ్

**68.** పి.సింధు ఏ ఆటకు చెందినవారు?

(A) బ్యాడ్మింటన్ (B) లాన్ టెన్నిస్ (C) టేబుల్ టెన్నిస్ (D) చదరంగం

**69.** ఫేస్‌బుక్ అంటే ఏమిటి?

(A) విక్రమ్ సేథ్ రచించిన పుస్తకం (B) సోషల్ నెట్‌వర్కింగ్ సైట్

(C) వైరస్ (D) ఏదీకాదు

**70.** వినిపించే ధ్వని తరంగాల మధ్య ఫ్రీక్వెన్సీ ఎంత ఉంటుంది?

(A) 20 Hz – 200 Hz (B) 20 Hz - 2000 Hz

(C) 20 Hz – 20000 Hz (D) 200 Hz – 2000 Hz

**71.** 'దక్షిణ గంగ' అని ఏ నదిని పిలుస్తారు?

(A) కృష్ణా (B) తుంగభద్ర (C) పెరియార్ (D) గోదావరి

**72.** యూఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ విజేత ఎవరు?

(A) సెరెనా విలియమ్స్ (B) మరియా షరపోవా

(C) కెరొలైన్ వొజ్నియాకి (D) అన్నా ఇవానొవిక్

**73.** భారతదేశ అధ్యక్షుల్లో ప్రతిపక్షం లేకుండా ఎన్నికైన అధ్యక్షుడు ఎవరు?

(A) నీలం సంజీవరెడ్డి (B) వి.వి. గిరి

(C) ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ (D) జ్ఞానీ జైల్ సింగ్

**74.** స్వచ్ఛమైన రాత్రులు, మేఘాలతో ఉన్న రాత్రుల కంటే చల్లగా ఉండటానికి కారణమేమిటి?

(A) వక్రీకరణం

(B) ప్రసరించడం

(C) చంద్రుడి వెలుతురు వల్ల

(D) సూర్య బింబాలు చంద్రుడి గోళ తలం నుంచి ప్రతిబింబించడం వల్ల

**75.** భారతదేశంలో ఏ రకమైన మట్టి అత్యధిక విస్తీర్ణంలో ఉంది?

(A) బొంతరాయి (Laterite) (B) నల్లమట్టి

(C) అలూవియల్ (D) పర్వతాల మట్టి

**76.** భారతదేశంలో అతిపెద్ద రైల్వే నెట్‌వర్క్ ఏ రాష్ట్రంలో ఉంది?

(A) బీహార్ (B) మధ్యప్రదేశ్ (C) ఉత్తరప్రదేశ్ (D) తమిళనాడు

**77.** 'పంపాస్' అనే సారవంతమైన భూములు ఏ ఖండంలో ఉన్నాయి?

(A) దక్షిణ అమెరికా (B) ఉత్తర అమెరికా (C) యూరప్ (D) ఆసియా

**78.** బర్డోలి సత్యాగ్రహంలో పాల్గొన్న ముఖ్య నాయకుడు ఎవరు?

(A) మహాత్మగాంధీ (B) వల్లభాయ్ పటేల్

(C) వినోబాభావే (D) బాలగంగాధర్ తిలక్

**79.** కింది దేశాల్లో 'పోలియో ఫ్రీ' అని ఏ దేశాన్ని ప్రకటించారు?

(A) భారతదేశం (B) పాకిస్థాన్ (C) నైజీరియా (D) అఫ్గానిస్థాన్

**80.** 'నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా' ఎక్కడ ఉంది?

(A) ముంబయి (B) న్యూఢిల్లీ (C) హైదరాబాద్ (D) కోల్‌కత

**81.** భారతదేశంలో అధికంగా శక్తి ఉపలబ్ధి దేని నుంచి వస్తుంది?

(A) హైడ్రోఎలక్ట్రిసిటీ (B) థర్మల్ (C) న్యూక్లియర్ (D) విండ్

**82.** కిందివాటిలో దేన్ని బి.ఆర్. అంబేద్కర్ స్థాపించలేదు?

(A) దక్కన్ ఎడ్యుకేషన్ సొసైటీ (B) సమాజ సమతా సంఘం

(C) డిప్రెసెడ్ క్లాసెస్ ఇన్‌స్టిట్యూట్ (D) పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ

**83.** ఖజురహో దేవాలయాలను ఎవరు కట్టించారు?

(A) చాళుక్యులు (B) చందేలులు (C) పల్లవులు (D) చోళులు

**84.** కిందివాటిలో ఏది 'దండి మార్చ్' తో మొదలైంది?

(A) హోంరూల్ మూవ్‌మెంట్ (B) నాన్ కోఆపరేషన్ మూవ్‌మెంట్

(C) సివిల్ డిసోబిడియన్స్ మూవ్‌మెంట్ (D) క్విట్ ఇండియా మూవ్‌మెంట్

**85.** కిందివాటిలో ఏది వ్యత్యాసమైన పటం?

(1) 

(2) 

(3) 

(4) 

(A) 1 (B) 2 (C) 3 (D) 4

**86.** Q కొడుకు A. Q, Y లు అక్కాచెల్లెళ్లు. Y అమ్మ Z. Z కొడుకు P అయితే, కిందివాటిలో ఏది సరైంది?

(A) A కి మేనమామ P అవుతాడు
(B) P, Y అక్కాచెల్లెళ్లు
(C) A, P కజిన్స్ అవుతారు
(D) A, Y అక్కాచెల్లెళ్లు

**87.** 'గదర్ పార్టీ' కేంద్ర కార్యాలయం ఎక్కడ ఉంది?

(A) న్యూఢిల్లీ (B) శాన్‌ఫ్రాన్సిస్కో (C) పుణె (D) అమృత్‌సర్

**88.** భారతదేశంలో గ్యారో, ఖాసి, జైంతియా పర్వతాలు ఏ రాష్ట్రంలో ఉన్నాయి?

(A) అసోం (B) అరుణాచల్‌ప్రదేశ్ (C) మేఘాలయా (D) మిజోరాం

**89.** ఒడిశాలో కటక్ దేనికి ప్రసిద్ధి గాంచింది?

(A) ఉక్కు పరిశ్రమలకు
(B) పుణ్యక్షేత్రాలకు
(C) Tier – II నగరాల్లో అధిక విద్య ప్రమాణం
(D) ఓడల కార్యకలాపాలు

**90.** ఏ దేశ సహాయంతో భిలాయ్ స్టీల్‌ప్లాంట్‌ను స్థాపించారు?

(A) యు. కె. (B) జర్మనీ (C) యు. ఎస్. ఎ. (D) యు. ఎస్. ఎస్. ఆర్.

**91.** భారతదేశంలో ఏ రాష్ట్రంలో 'పారస్‌నాథ్ శిఖరం' ఉంది?

(A) ఝార్ఖండ్ (B) బిహార్ (C) ఒడిశా (D) ఛత్తీస్‌గఢ్

**92.** కింది వాటిలో BRICలో సభ్య దేశం కానిది?

(A) క్యూబా (B) రష్యా (C) ఇండియా (D) బ్రెజిల్

**93.** ప్రపంచ ధార్మిక గుర్తుల్లో ఒకటైన 'అంగకోర్ వాట్' ఎక్కడ ఉంది?

(A) కాంబోడియా (B) లావోస్ (C) వియత్నాం (D) థాయ్‌లాండ్

**94.** 'ప్యాలెస్ ఆన్ వీల్స్' అంటే ఏమిటి?

(A) జోధ్‌పూర్ నగరంలోని ఒక ఇతిహాసక స్థానం
(B) రాజస్థాన్‌కు వెళ్లే విలాసవంతమైన ప్రయాణం
(C) భారతదేశ అధ్యక్షుడు ఉండే భవనం
(D) పైవేవీకావు

**95.** ఇ. శ్రీధరన్ ఎవరు?

(A) భారతదేశ ముఖ్య ఎన్నికల అధికారి
(B) భారతదేశ సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజీ బోర్డ్ (SEBI) అధ్యక్షుడు
(C) ప్రసిద్ధ దిల్లీ మెట్రో రైలు సిస్టమ్‌ను రూపొందించినవారు
(D) ప్రసిద్ధ సినీ నటుడు

**96.** 49 ° ఉత్తర అక్షాంశం ఏ రెండు దేశాల మధ్య సరిహద్దులో అధిక భాగాన్ని కలిగి ఉంది?

(A) యు.ఎస్.ఎ., మెక్సికో (B) దక్షిణ కొరియా, ఉత్తర కొరియా

(C) యు.ఎస్.ఎ., కెనడా (D) చైనా, భారతదేశం

**97.** ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సెరెన్‌గేటి నేషనల్ పార్క్, మాసాయి మారా నేషనల్ రిజర్వ్‌లు ఏ ఖండంలో ఉన్నాయి?

(A) ఆఫ్రికా (B) ఆసియా (C) ఆస్ట్రేలియా (D) దక్షిణ అమెరికా

**98.** 2014 వింబుల్డన్ పురుషుల సింగిల్స్ టెన్నిస్ టోర్నమెంట్‌ను గెలిచినదెవరు?

(A) రోజర్ ఫెదరర్ (B) నొవాక్ జకోవిచ్ (C) రఫెల్ నాదల్ (D) ఆండీ ముర్రే

**99.** 'పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ (PGIMER)' ఎక్కడ ఉంది?

(A) న్యూఢిల్లీ (B) కోల్‌కతా (C) చండీగఢ్ (D) హైదరాబాద్

**100.** ఇందిరా గోస్వామి ఏ రంగంలో ప్రముఖులు?

(A) సంగీతం (B) చలనచిత్రం (C) సామాజిక సేవ (D) రచయిత

# KEY

**1-A; 2-A; 3-B; 4-C; 5-A; 6-A; 7-B; 8-D; 9-C; 10-B; 11-B; 12-A; 13-B; 14-B; 15-D; 16-B; 17-B; 18-A; 19-D; 20-A; 21-B; 22-D; 23-b; 24-A; 25-A; 26-B; 27-C; 28-B; 29-D; 30-B; 31-A; 32-B; 33-C; 34-A; 35-A; 36-A; 37-A; 38-A; 39-D; 40-C; 41-C; 42-B; 43-B; 44-B; 45-A; 46-B; 47-A; 48-C; 49-A; 50-B; 51-D; 52-D; 53-C; 54-B; 55-B; 56-C; 57-B; 58-B; 59-C; 60-C; 61-D; 62-B; 63-C; 64-B; 65-D; 66-A; 67-B; 68-A; 69-B; 70-C; 71-D; 72-A; 73-A; 74-B; 75-C; 76-C; 77-A; 78-B; 79-A; 80-B; 81-B; 82-A; 83-B; 84-C; 85-D; 86-A; 87-B; 88-C; 89-B; 90-D; 91-A; 92-A; 9A-c; 94-B; 95-C; 96-C; 97-A; 98-B; 99-C; 100-D;**